# పలుకే బంగారమాయె...!

-డి.పద్మావతి

"తులసీ... ఇదిగో ఈ రవ్వలరాణిని బాగా చూసుకో. అదిగో మధుమాలతి, బుట్టమల్లి, విరజాజి, సన్నజాజి, నైట్‌క్వీన్... ముఖ్యంగా ఈ తులసి, తంగేడు, కలబంద అటువైపున మందుల్లో వాడే ఆయుర్వేద మొక్కలున్నాయి జాగ్రత్తగా చూసుకో" తులసితో అంది రాజేశ్వరమ్మ.

"అమ్మమ్మ... ఆ పేర్లు కొన్ని విన్నట్లులేదు. నువ్వు పెట్టావా? నిజంగా ఉన్నాయా?" అమ్మమ్మతో పెరడంతా తిరుగుతూ అడిగింది సంతోషి మధ్యలో ఆవిడను ఆపుతూ.

"మీతరం వాళ్లకు ఏమన్నా తెలుసా అసలు. ఇంజనీరింగ్‌లూ, ఐఐటీలు అని ఎక్కడెక్కడికో వెళ్తున్నారుగానీ మన ప్రాచీన సంప్రదాయ వైద్యం, ఆయుర్వేదం ఎవరూ నేర్చుకోవడంలేదు. నేను ముందు చెప్పినవి పూలమొక్కలు, తరువాతవి, ఇంకా మందులకు వాడే మొక్కలు చెప్పనా" అంది రాజేశ్వరమ్మ ఉత్సాహంగా.

"నాకొద్దు అమ్మమ్మా. తులసికి చెప్పు" విరజాజి పూలు కోసుకుంటూ అంది సంతోషి.

"నాకిది సామ్రాజ్యం. తెల్లవారే వాటిని పలకరించి పూజకి పూలు కోసుకుని సాయంత్రం నీళ్లు పోసి చిన్నపిల్లల్ని పెంచినట్లు పెంచాను. ఇప్పుడు వదిలి వెళ్లాల్సి వస్తోంది" కనకాంబరం మొక్కల్ని నిమురుతూ అంది రాజేశ్వరమ్మ.

"అమ్మగారూ... ఎన్నాళ్లుంటారండీ ఆ వూళ్లో... మీరు లేకుండా ఎలాగమ్మగారూ... ఎవరికేం వచ్చినా తెలుసుకుని మరీ మందులిస్తారు. మాలాంటోళ్లకి డబ్బు సాయం చేస్తుంటారు. రేపట్నుంచి మందులకొచ్చే వాళ్లకి ఏం సెప్పను, ఎప్పుడొస్తారు?" పిల్లాడ్ని ఎత్తుకుని కొంచెం దీనంగానే అడిగింది తులసి.

"నా మనవరాలు చదువు అయ్యేదాకా అక్కడ ఉండాల్సిందే. ఆ ఊళ్లో ఉన్న కాలేజీలో దీన్ని చేర్పించారు. అమ్మాయికి, అల్లుడుగారికి ఉండడం కుదరదట. అందుకే తాతయ్యగారు, నేనూ వెళ్తున్నాం. అదే చెప్పు వచ్చినవాళ్లకి. ఇల్లు జాగ్రత్త. పిల్లలెవరైనా జామపళ్లు అడిగితే నువ్వే కోసివ్వు. వాళ్లు కోస్తే కొమ్మలు విరిచేస్తారు. రోజూ ముగ్గు పెట్టు. తులసమ్మ దగ్గర దీపం పెట్టు. ఇలా సెలవులివ్వగానే అలా వచ్చేస్తాను. సామానంతా రెండు గదుల్లో సర్దేశాను. వసారాలో వంట చేసుకుని పక్కగదిలో పడుకోండి. అద్దెకిద్దామన్నా మన ఊళ్లో ఎవరొస్తారు" ఆమె వాగ్దాటికి అడ్డమేలేదు.

"అమ్మమ్మ ఇలా మాట్లాడుతూ ఉంటే నా చదువేం సాగుతుంది. అక్కడ ఎవరితో మాట్లాడ్తావు?" అడిగింది.

"మీరు అలా అనకండమ్మా. పెద్దమ్మగారూ మాకు పెద్ద అండ. ఏంటో వెళ్తుంటే దిగులుగా ఉంది. ఆవిడతో ఎవ్వరైనా చిటికెలో మాట్లాడేస్తారు. చూడండి అమ్మగారు ఎంతోమందిని స్నేహితుల్లా మార్చేసుకుంటారో" తులసి అంది.

కోసిన కనకాంబరాలు మాల కడుతూ మధ్యలో విరజాజులు కూడా కలిపి సంతోషికి తలనిండా పెట్టింది.మరునాడు కావాల్సిన సామానంతా లారీలో ఎక్కించి రాజేశ్వరమ్మ భర్త లారీతోపాటుగా వెళ్లాక మరికొన్ని జాగ్రత్తలు తులసికి చెప్పి రైల్వేస్టేషన్‌కు మనవరాలితో బయలుదేరింది రాజేశ్వరమ్మ. కారులో ఆవిడ వెళ్తుంటే అడుగడుగునా వచ్చి పలకరిస్తూనే ఉన్నారు ఊళ్లో జనం. నలభై ఏళ్ల బంధం ఆ ఊరితో. కళ్లు చెమ్మగిల్లాయి ఆమెకు. కారు వెళ్తున్నంతసేపూ వెనక్కి చూస్తూనే ఉంది. కారు రైల్వేస్టేషన్‌వైపు వేగంగా దుమ్ము రేపుకుంటూ వెళ్లింది.

★★★

"అవునే సంతూ... మనం ట్రైన్ దిగేసరికి ఏ టైమ్ అవుతుందో తాతయ్యగారు అప్పటికి ఊళ్లోకి వచ్చేస్తారంటావా?" రిజర్వేషన్ చూసుకుని కూర్చున్నాక అడిగింది రాజేశ్వరమ్మ.

"మేబీ టుమారో మార్నింగ్ సిక్స్ ఆర్ సెవెన్ థర్టీ."

"నాతో తెలుగు మాట్లాడవే తల్లీ. కావాల్సివస్తే మీ తాతయ్యా నువ్వు మాట్లాడుకోండి" అంటూ అటూ ఇటూ చూసింది. కాస్త రష్‌గానే ఉంది ట్రైన్. ప్రక్కనే ఇద్దరు ఆడవాళ్లు కూర్చున్నారు. ఎదురు బెర్త్‌లో పెద్దావిడ పుస్తకం చదువుతోంది. ఆవిడ కొడుకులు అనుకుంటాను. చెవిలో ఏవో వైర్లు పెట్టుకుని కూర్చున్న దగ్గరే ఊగిపోతున్నారు. మిగిలిన వాళ్లు సెల్‌ఫోన్‌లో మొహాలు పెట్టేసి గేమ్సు ఆడుతూ ప్రపంచాన్నే మరచిపోతున్నారు. ఒకరిద్దరు పేపర్ చదివేస్తున్నారు.

"ఏమిటే... మూడుపావులమంది సెల్‌ఫోన్‌తో ఉన్నారు" చుట్టూ చూస్తూ అడిగింది.

"వీడియోగేమ్సులే అమ్మమ్మా. అయినా నువ్వు మందుల భాష మాట్లాడకు" అంది సంతోషి.

"హాయిగా మాట్లాడుకోక ఏమిటే ఆ ఆటలు? కళ్లు పోతాయి అలా కదిలేటప్పుడు అంత చిన్న బొమ్మ చూస్తే నరాలు వత్తిడికి గురయ్యి..."

"ఏం మాట్లాడ్తారమ్మమ్మా... వాళ్లెవరో మనకేం తెలుసు" విసుగ్గా అంది.

"అయ్యో... మీ పెద్దమ్మకి పెళ్లి ఎలా కుదిరిందనుకుంటున్నావు. ఇలాగే కూర్చున్నాం. ఆ మాటా ఈ మాటా మాట్లాడుకుని ఆరా తీసి తరు


వాత పెళ్లి మాటలెత్తాం."

ఇబ్బందిగా కదిలింది సంతోషి. తనొక సెల్ తీసి ఎఫ్ఎమ్ పాటలు వినడం మొదలుపెట్టింది.

"మీరే ఊరు వెళ్తున్నారు?" ఎదురుగా పుస్తకం చదువుతున్నావిడ్ని అడిగింది రాజేశ్వరమ్మ.

"మచిలీపట్నం" ముక్తసరిగా అందావిడ.

"విజయవాడ దిగాక మారాలా? వేరే ట్రైన్ ఉందా? బస్‌కెళతారా?" ప్రశ్నలు వరుసగా వదిలేసింది రాజేశ్వరమ్మ.



'బస్‌కెళ్లిపోతాము' అని చెప్పి మళ్లీ అడుగుతుందేమో అని పేపర్ మొహం మీద పెట్టేసుకుంది. కొంచెం అవమానంగా అనిపించి చిన్నబుచ్చుకుందావిడ.

"దొంగతనాలు జరుగుతున్నాయని మాటల్లో పెట్టి అవీ ఇవీ తినిపించి దోచుకెళ్తున్నారని అలా ఉంటున్నారమ్మమ్మా" నచ్చచెప్పడానికి చూసింది సంతోషి.

"నేను దోచుకువెళ్లేదానిలా ఉన్నానా? మాట్లాడితేనే ఎవరేమిటో తెలుస్తుంది. అయినా పలుకే బంగారమయిపోతుందిప్పుడు" అంటూనే మూడు రోజుల నుంచి పనిలో నలిగినావిడ నిద్రలోకి జారుకుంది.

★★★

"నిన్ననే ఫ్లాట్ అంతా శుభ్రం చేసేసాం. మీకేమైనా కావాలంటే అడగమ


న్నారు. మళ్లీ హాస్పిటల్‌కు వెళ్లే పనుందట మా అమ్మగారికి" ఎదురింటి వాళ్ల పనిపిల్ల వచ్చి చెప్పింది సంతోషివాళ్లకి.

"అయ్యో... హాస్పిటల్‌కు ఎందుకమ్మా. పాపం వంట్లో బాగాలేదా?" అంటూ బయటకొచ్చింది రాజేశ్వరమ్మ. ఆమెలోని వైద్యుడేకాక అమ్మతనం కూడా బయటకొచ్చి ఆమెను ప్రశ్నలతో ముంచెత్తింది.

"నాకు తెలీదమ్మగారూ. టీన్నాగారికి బాలేదని మాత్రం మా అమ్మ గారు కంగారు పడుతున్నారు" అని వెళ్లిపోయింది. ఆమెతోపాటు రాజేశ్వరమ్మ కూడా వెళ్లింది. ఆవిడ ప్రవర్తనకి సంతోషి, వాళ్ల తాతయ్య కూడా తల కొట్టుకున్నారు. సంతోషి పాలు పొంగించింది. ఇల్లు సర్దడం మొదలుపెట్టారు. కాసేపటికి కళ్లనీళ్లు తుడుచుకుంటూ వచ్చేసింది రాజేశ్వరమ్మ. ఆవిడ్ని చూసి సంతోషి, తాతయ్య బాధపడ్డారు.


"ఏమిటే ఇంత బాధపడుతున్నావు?" భార్యనడిగారు.

"పాపం చిన్న వయస్సు. మూడేళ్లేనటండి. కిడ్నీలు పాడయ్యాయిట.



## నమిత హుషారు

అభిమానులకు గౌరవం ఇవ్వడానికి నమిత ఎంతో ప్రాధాన్యత ఇస్తుందనే సంగతి సినీజనాల్లో తరచూ వినిపిస్తుంటుంది. ముఖ్యంగా తమిళంలో తనకి వున్న క్రేజ్ దృష్ట్యా అభిమానుల్ని ఏదో ఓ సమావేశం ద్వారా పదిహేను రోజులకొకసారైనా కలిసి ముచ్చటించేందుకు టైమ్ కేటాయిస్తుందిట. ఈమధ్య అలా రెగ్యులర్‌గా కలవడం కుదరటం లేదని ఈమెయిల్ ఐడీ ద్వారా స్వయంగా ముచ్చటిస్తోందిట. తమ పట్ల నమిత చూపించే ఆప్యాయత అభిమానులకు మరింత హుషారునిస్తుందని వేరే చెప్పాలా?




ప్రొద్దున్న సాయంత్రాలు ఎంతో ఖరీదైన ఇంజెక్షన్లు ఇస్తున్నారుట. అయినా రోజుల్లోనేనంట..." కళ్లు తుడుచుకుందావిడ.

"పేషెంట్‌ను చూసావా? నీక్కొంచెం తెలుస్తుందిగా"

"లేదండీ. వాళ్లు వెళ్లే హడావుడిలో ఉన్నారు. పేషెంట్ ఎక్కడా అంటే అదోలా చూసిందావిడ?"

పాపం...పాపం అనుకుంటూ ముగ్గురూ సామాన్లు సర్దారు.

సామాన్లలో ఎక్కడో దాచిన తండ్రిగారి పుస్తకాలు వెతికి పట్టుకుంది రాజేశ్వరమ్మ. రేపు ఒక్కసారి వెళ్లి మందులిచ్చి రావాలి అనుకుంది.

"తులసికోట వీధిలో పెట్టకండమ్మా. లోపలే సర్దుకోండి. మీరు పెడితే అందరూ పెట్టేస్తారు. కారిడార్ అంతా నీళ్లయిపోతే నేను కడగలేను" తలుపు కొట్టి మరీ వాచ్‌మెన్ భార్య చెప్పేసరికి అది తీసుకుని లోపల పెట్టబోయిందావిడ.'ఉన్నవి రెండు చిన్న బాల్కనీలు. ఇన్ని ఫ్లాట్‌లుండగా నా తులసిమొక్క బరువైపోయింది దీనికి' అని తిట్టుకుంటూ అటూ ఇటూ గిర గిరా తిరిగి బెడ్రూమ్ బాల్కనీలో పెట్టింది. ఎండ తగలడంలేదని ప్లాస్టిక్ స్టూలువేసి దానిమీద నిలబెట్టింది మొక్కకి సరాసరి ఎండ తగులుతుందని. వచ్చేలోపు అంత కుండీ బరువు మోయలేక ఆ చిన్న స్టూలు ఊగడం మొదలుపెట్టి ఉన్నచోటే భళ్ళున తిరిగి కిందపడిపోయింది. అటు దింపి ఇటు దింపి నడుం పట్టేసి పడుకుందామనే లోపు కాలింగ్‌బెల్ మ్రోగింది.

"ఇదిగో పళ్లు తెచ్చాను. వాళ్ల దగ్గరకెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటానన్నావుకదా" అన్నారు సంతోషి తాతగారు.

"మర్చిపోయానండీ. వెళ్తాను. సంతోషిని కాలేజీలో దింపేసారా? దగ్గరగానే ఉందా?" ప్రశ్నలేస్తూనే తయారయి ఎదురు ఫ్లాట్‌లోకి వెళ్లింది రాజేశ్వరమ్మ. ఎవరూ లేకపోయేసరికి వెనక్కి వచ్చేసింది.

***

హుషారుగా తిరుగుతూ పని చేసుకుంటూ మందులు తయారుచేసి ఇస్తూ వచ్చేవాళ్లని వెళ్లేవాళ్లని పలకరిస్తూ మొక్కలు చూసుకుంటూ కాలక్షేపం చేసే రాజేశ్వరమ్మకి ఆ ఫ్లాట్ జైలులా ఉంది. ఆ టీన్నా అన్నవాళ్లు తప్ప ఎవరూ కనిపించరు, మాట్లాడరు. ఆ టీన్నా వాళ్లు కూడా ఆయన పాలిటిక్స్‌లో ఉన్నాడట. వచ్చేవాళ్లు, వెళ్లేవాళ్లు... ఒకటే హడావుడి. ఆవిడ ఎప్పుడూ కుక్కపిల్లని ఎత్తుకుని ఉంటుంది. ఏమన్నా మాట్లాడినా కుక్కను అడ్డం పెట్టుకుని "ఆంటీనీ కూర్చోమను, ఆంటీవాళ్లు కొత్తగా ఈ సిటీకి వచ్చారు. ఎక్కడేం దొరుకుతాయో చెబుదామా?" అంటుంది. మరి కుక్కపిల్లకి 'ఆంటీ ఏమిటి?' అని వెళ్లడం మానేసింది రాజేశ్వరమ్మ.

సంతోషి తాతగారేమో అన్ని పేపర్లూ కొనుక్కొని వచ్చి ఫలానా విషయంమీద ఏ పేపర్లో ఎలా రాసారు అని రీసెర్చ్ చేస్తున్నారు. 'ఉండలేకపోతున్నాను ఎలాగే, ఇలా ఎన్ని సంవత్సరాలు?' అని కూతురితో అంది ఫోన్‌లో రాజేశ్వరమ్మ వచ్చిన రెండురోజుల తరువాత.

"ఇంకో వారమైనా కాలేదు. అలవాటవుతుందిలే. నాలుగేళ్లకి దాని కోర్సు అయిపోతుంది" అంటూ నచ్చచెప్పింది రాజేశ్వరమ్మకి సంతోష తల్లి.

బజారులో కొనుక్కువచ్చిన మందులూ, పళ్లతోసహా మళ్లీ ఎదురు ఫ్లాట్‌కి వెళ్లింది రాజేశ్వరమ్మ మనవరాలితో. పది నిముషాల్లో తిరిగి వచ్చేసారు ఇద్దరూనూ.

***

పేపర్ల రీసెర్చ్ అయ్యాక అన్ని న్యూస్‌ఛానల్స్ స్క్రోలింగ్‌లమీద రీసెర్చ్ మొదలుపెట్టారు సంతోషి తాతగారు.

"తాతయ్యా..." అంటూ నవ్వుతూనే ఉంది సంతోషి. "పాపం

అమ్మమ్మ...'' అంటూ కిందా మీదా పడి నవ్వుతూనే వుంది.

"ఏమిట్రా ఏమైంది? అమ్మమ్మ అలా ముడుచుకుని కూర్చుంది ఎందుకు?'' సంతోషిని అడిగారు.

"తాతయ్యా, అమ్మమ్మ చాలా ఫీలయిపోయి మందులు తయారుచేసిందా? ఇంతకీ టిన్ను అంటే చిన్న కుక్కపిల్ల తాతయ్యా. ఇంకా నయంలే... టిన్నూకి బాలేదన్నారు. వాడెక్కడండీ అంటే అది ఆడది, మగదికాదు అందావిడ. టిన్నూ అంటే కుక్కపిల్ల పేరా అనేసరికి 'టిన్నూని కుక్కపిల్ల అనడం మాకు ఇష్టముండదు. పెద్దావిడ కదాని ఊరుకున్నాను' అంది తాతయ్యా. దాన్ని పశువుల ఆస్పత్రిలో వుంచేసి వేరేదాన్ని కొనుక్కున్నారుట. అప్పుడు అమ్మమ్మ మొహం చూడాలి...'' అంటూ నవ్వుతున్న మనవరాలితో ఆయనా శృతి కలిపాడు.

"కుక్కపిల్లకున్న విలువ సాటి మనిషికి ఇవ్వని రోజులొచ్చాయి. ఎవరికో అనుకుని మనిషిగా నువ్వు బాధపడ్డావు. పోనీ వదిలేయ్'' అని భార్యకి నచ్చచెప్పాడాయన.

***

రెండుమూడుసార్లు వస్తు రూపేణా, డబ్బురూపేణా ఆదుకుంటూ అవసరమైనప్పుడు చిన్న చిన్న చిన్న మందులిస్తుండడంతో వాచ్‌మెన్ భార్య నాగమణి రాజేశ్వరమ్మగారితో ఎక్కువగా ఉండేది. అందరి యోగక్షేమాలూ తెలుసుకుని తగురీతిలో సలహాలిస్తుండేది. రెండునెలల తరువాత అనుకోని సంఘటన జరిగింది. ఆమె జీవితంలో మరచిపోని రోజు, మలుపుతిప్పిన రోజు. సాయంత్రంపూట గ్రౌండ్‌ఫ్లోర్‌లో మీటింగ్ పెట్టారు. 'ఇలాక్కూడా జరుగుతాయా?' అనుకుందావిడ. మాట్లాడడానికో, సమస్యలకోసమో అర్థం కాలేదామెకు. ప్రక్కన కుర్చీలో కూర్చున్న ఫోర్త్‌ఫ్లోర్ ఆవిడతో మాట కలిపింది. "అసలిక్కడ ఇన్ని కుటుంబాలు ఉన్నా నిశ్శబ్దంగా ఉంటుంది. ఇంట్లో టీవీల ముందు కంప్యూటర్ల ముందు ఉంటారు. కనీసం పిల్లలు కూడా కనబడరు. పట్నంలో పలుకే బంగారమైపోతోంది. మనిషికి మనిషి తోడు అవసరం. నాకసలు తోచడంలేదు. యాంత్రికంగా ఉంది'' అంది.

"పిల్లలు...పిల్లలు ఆడుకుని గొడవలు పెట్టుకుంటున్నారు. పెద్దవాళ్లవరకు వచ్చేస్తున్నాయని అవన్నీ బంద్ చేసేసాం. ఎవరికి వారే యమునా తీరే'' అందావిడ రాజేశ్వరమ్మతో.

"అయినా మీకు తోచకపోవడం ఏమిటి? ఎవరింట్లో ఏం జరుగుతుందో, ఎవరికేం రోగమో నాగమణిని అడిగి తెల్సుకుంటున్నారటగా. మీకీ వయసులో అంత ఆరాలు అవసరమా?'' గట్టిగానే అందావిడ.

"అవునట. ఎవరు కనబడినా మీ పిల్లలేం చేస్తున్నారు అంటూ మొదలుపెట్టి ఎన్ని ఉచిత సలహాలో... రోగం వస్తే ఎన్ని హాస్పిటల్స్ లేవు. ఇలాంటి చిట్కాలకి తేలిగ్గా తగ్గిపోతే డాక్టర్లెందుకు? మెడిసిన్ ఎందుకు?'' వెనకాల కూర్చున్న గ్రౌండ్‌ఫ్లోర్ ఆవిడ అంది.చిలికి చిలికి గాలివానలా మారి "మీ పద్ధతి నాకు నచ్చడంలేదు. ఏదో పెద్దావిడ అని సరిపెట్టుకుంటున్నాం'' అని తేల్చేసారు.వింటూ ఏం మాట్లాడని వాళ్లు ఉన్నారు. రాజేశ్వరమ్మతో సన్నని వణుకు. ఊపిరి ఆగిపోతుందా అన్నంతగా శరీరంలో తెలియని మార్పులు! మనతోపాటు అందరూ బావుండాలనుకోవడం ఆరా తీయడమా? మీ చేయి మంచిది, మందులు వేయమని బ్రతిమిలాడిన తన పల్లె గుర్తుకువచ్చింది ఆమెకు. నిశ్శబ్దంగా లేచి వెళ్లిపోయింది. అవమాన భారంతో భోజనం కూడా చేయకుండా పడుకుంది. అమ్మమ్మను చూస్తూ ఉండలేక "పోనీ వేరే ఇల్లు చూసుకుందాం తాతయ్యా'' అంది సంతోషి.


"నీకు కాలేజీకి దూరం అయిపోతుంది. అది ఇంకో ప్రాబ్లం. రెండురోజుల్లో మర్చిపోతుందిలే'' లోపల భయంవేసినా పైకి సర్ది చెప్పారు.

ఎవరితో ఏం మాట్లాడితే తప్పో అని రాజేశ్వరమ్మ మౌనంగా ఉండిపోయింది. 'మనిషికి మనిషికి మధ్య అగాథం. అందరికీ ఇదే అనుభవమైందా? అందుకే ఇలా అయిపోయారా?' ఆమెలో అంతర్మథనం.

"ఎందుకు రాజ్వేరీ! నాలా హాయిగా టీవీ చూసుకో. పత్రికలు చదువుకో. వాళ్లకు చెప్పే ఆరోగ్య రహస్యాలు, చిట్కాలు పేపర్‌కి రాసి పంపించు. ఎంత సరదాగా ఉంటుందో. మనం కూడా చర్చించుకుందాం. ఇద్దరు పెద్దమనుషుల్లో ఎవరి వాదన కరెక్టో టీవీలో చూసి పేపర్లో చదువుదాం'' మౌనిలా మారిపోయిన ఆమెను మార్చడానికి చెప్పారు.

నెమ్మదిగా ఆయనతోపాటు టీవీ వీక్షణానికి అలవాటు పడిపోయింది రాజేశ్వరమ్మ. చూడడం..దానిమీద చర్చలూ... మొత్తంగా అంకితమైపోయింది. ఎవరితో మాటల్లేవు. మందుల మాటే మర్చిపోయింది. సంతోషి చదువు నిరాఘాటంగా సాగుతోంది.

★



## హిమపర్వతం

హంగరీలోని బుక్ పర్వతం మీద నుంచి క్రిందకి దూకే ఫిల్సోహామర్ జలపాతం ఈ యేటి హిమపాతానికి ఒక మంచుకొండగా మారిపోయింది. దాన్ని క్రింద నుంచి పైకెక్కిన పర్వతారోహకుల ఆనందానికి పట్టపగ్గాలు లేకుండాపోయాయి.

-తటవర్తి

